ఆంధ్రజ్యోతి
Happy Dussehra
1
కరీంనగర్
జిల్లా వార్తలు
గురువారం 2 అక్టోబరు 2025



విజయాలకు ప్రతీక విజయ దశమి

● నేడు దసరా

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పండగను జిల్లా వ్యాప్తంగా ప్రజలు గురువారం నిర్వహించుకోనున్నారు. పుణ్య ప్రదమైన విజయదశమి నాడు దేవీనవరా త్రులలో ప్రతిష్ఠించిన కలశానికి ఉద్వాసన పలకడం, ఆయుధ పూజ, శమీ దర్శనం వంటి కార్యక్రమాలు ఆచారాలుగా అమల్లో ఉన్నాయి. వీటితో పాటు అపరాజితాదేవి, శమీ వృక్షాన్ని పూజించాలని శాస్త్రాలు చెబుతూ ఉన్నాయి. విజయదశమి సాయంత్రం శమీ దర్శనం, శమీపూజ చేయాలని శాస్త్ర వచనం. శమీ వృక్షం అంటే జమ్మి చెట్టు. శమీ వృక్షం వద్దకు విజయదశమి నాడు చేరుకుని ప్రదక్షిణలు చేసి ఆకులను పెద్ద వారికి ఇచ్చి నమస్కరించి ఆశీర్వాదం పొందడం ఆచారం. ఇలా శమీ వృక్షాన్ని దర్శించి పూజించడం వల్ల అన్నింటా విజయాలు లభిస్తాయి.




మహిషాసుర సంహార లీలలో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

● మహాశక్తి ఆలయంలో మహిషాసుర సంహార లీల

మహర్నవమి సందర్భంగా బుధవారం కరీంనగర్ చైతన్యపురి మహాశక్తి దేవాలయంలో జరిగిన మహిషాసుర సంహార లీలను కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఆయన ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరైన భవానీ దీక్షాపరులు, భక్తులు కన్నుల పండువలా సాగిన మహిషాసుర సంహార లీలను తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించుకొని మురిసి పోయారు. బండి సంజయ్‌తో నగరవాసులు, భవానీ దీక్షా పరులు సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు.

డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్ష ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ ఫైనలియర్ ఇన్‌స్టంట్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. www.satavahana.ac.in వెబ్‌సైట్‌లో ఫలితాలు చూసుకోవాలని ఎస్‌యూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్‌కుమార్ తెలిపారు.

పోలీస్ కమిషనరేట్‌లో ఆయుధ పూజ


ఆయుధ పూజలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కమిషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో దసరా సందర్భంగా బుధవారం నిర్వహించిన ఆయుధ, జమ్మి, వాహన పూజా కార్యక్రమాల్లో సీపీ గౌస్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏఆర్) భీంరావు, ఏసీపీలు విజయ్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, పీఐలు శ్రీనివాస్, రాంచందర్‌రావు, సృజన్‌రెడ్డి, బిల్లా కోటేశ్వర్, సరిలాల్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రారావు


మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రారావు

కరీంనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచంద్రారావు తెలిపారు. కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపిక మొదలైందన్నారు. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసి అత్యధిక స్థానాలను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తోందన్నారు. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్ వై సునీల్‌రావు, గౌతంరావు, సుభాష్, బాస సత్యనారాయణరావు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచంద్రావు అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు.

విద్యుదాఘాతంతో ఆర్టిజన్ కార్మికుడి మృతి

● ఏఈపై దాడి చేసిన మృతుడి బంధువులు

హుజూరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ మున్సిపల్ పరిధి బోర్నపల్లిలోని 132/33 ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌లో బుధవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రంగాపూర్‌కు చెందిన ఆర్టిజన్ కార్మికుడు బి శంకర్‌రెడ్డి (45) మృతి చెందాడు. ఏఈ శ్రీరామమూర్తి ఎల్‌సీ తీసుకుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే శంకర్‌రెడ్డి విద్యుదాఘాతంతో మృతి చెందాడని మృతుడి బంధువులు ఏఈపై దాడి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలున్నారు.

గ్రావిటీ కెనాల్‌లో పడి రైతు మృతి

రామడుగు, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ (52) మంగళవారం మధ్యాహ్నం గ్రామశివారులోని గాయత్రి గ్రావిటీ కెనాల్ వద్దగల వ్యవసాయ విద్యుత్ మోటారు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

మొరాయించిన రైల్వేగేటు

గంగాధర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై మంగపేట సమీపంలోని రైల్వేగేటు బుధవారం మొరాయించింది. దీంతో ఇరువైపులా కిలోమీటర్ మేర భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. జగిత్యాల నుంచి కరీంనగర్ వైద్యశాలకు రోగులను తరలిస్తున్న మూడు అంబులెన్స్‌లు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. జగిత్యాల వైపు రైల్వేగేటు ఇప్పటికీ ఈ వారంలో మూడు మార్లు మొరాయించింది. పండగ సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.














































యూపీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

సుభాష్‌నగర్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను బుధవారం డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు.

జయజయహే.. మహిషాసురమర్ధిని


చండీహోమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : శరన్నవరాత్ర్యుత్సవాల సందర్భంగా నగరంలో పలు మండపాల్లో, ఆలయాల్లో మహర్నవమి సందర్భంగా మహిషాసురమర్ధిని రూపంలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహాశక్తి ఆలయంలో మహిషాసురమర్ధిని పూజ అనంతరం రుద్ర సహిత చండీహోమం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హాజరయ్యారు. పాతబజార్ గౌరీశంకరాలయంలో పూజలు చేశారు.

కరీంనగర్ రూరల్: కరంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత దుర్గా భవానీ అమ్మవారు అన్న పూర్ణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

భగత్‌నగర్: ఆర్టీసీ వివిధ కార్యాలయాల్లో దుర్గా భవానీ పూజలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జోనల్ వర్క్‌షాప్, జోనల్ ఆస్పత్రిలో కరీంనగర్‌జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ పూజలు చేశారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్

హుజూరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ బీసీ డిక్లరేషన్‌పై ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నాయన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఏనాడు అభివృద్ధి చేయలేదున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని సింగాపూర్ గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ నివాస గృహంలో కమలాపూర్ మండలం ఉప్పలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. నియోజకవర్గంలోని మసీదులు, ఖబ్రస్థాన్‌ల ప్రహరీ నిర్మాణానికి రూ. 29 లక్షలు మంజూరు చేసినందుకు ఆయనను మైనార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు.

నర్సరీలోని మొక్కలను సంరక్షించాలి

- కలెక్టర్ పమేలాసత్పతి

కరీంనగర్ టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలోని మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ పమేలాసత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎల్‌ఎండీ ఆనకట్ట సమీపంలోని నర్సరీని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సందర్శించారు. నర్సరీలో పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించి శుభ్రం చేయాలన్నారు. మున్సిపల్‌కు చెందిన ట్రాక్టర్లు, ఇతర వాహనాలను నిలిపేందుకు కోటి రూపాయలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసేందుకు హౌసింగ్‌బోర్డుకాలనీలో కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ స్థల పరిశీలన చేశారు.

మహిళకు విషపు పురుగు కాటు

గంగాధర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో బుధవారం మహిళకు విషపురుగు కాటు వేసింది. లక్ష్మీదేవిపల్లికి చెందిన బుజ్జి(40) సాయంత్రం కోళ్లను గూట్లో వేసేందుకు వెళ్లింది. ఇంటి వాకిట్లోకి వచ్చిన విషపురుగు మహిళ కాళుమీద కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు మహిళను గంగాధర ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా సిబ్బంది కరీంనగర్ వెళ్లాలని సూచించారు.

డీఎస్పీగా ఉద్యోగం సాధించిన మహేశ్వరికి సీపీ సన్మానం

కరీంనగర్‌క్రైం/మానకొండూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మానకొండూర్ గ్రామానికి చెందిన మోదుంపల్లి మహేశ్వరి గ్రూపు-1లో ర్యాంకు సాధించి డీఎస్పీగా ఉద్యోగం సాధించింది. బుధవారం కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలంను కమీషనర్ కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా మహేశ్వరిని సీపీ శాలువాతో సన్మానించి అభినందించారు.

ప్రతిమ వైద్య కళాశాలలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

కరీంనగర్ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామంలోని ప్రతిమ కళాశాల జనరల్ సర్జరీ విభాగంలో బుధవారం వరల్డ్ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ అరుణ కఠారి మాట్లాడుతూ క్లినికల్ ఎగ్జామినేషన్, మమ్మోగ్రఫీకి సంబందించిన పరీక్షలు ఈనెల మొత్తం ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. మహిళలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో ఏవోలకు సన్మానం

సుభాష్‌నగర్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖలో ఏవోలుగా పదోన్నతి పొందిన వారికి టీఎన్‌జీవో ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడారు. ఉద్యోగుల సంఘీబావమే విజయాలకు పునాది అన్నారు. దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త జయపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

భగత్‌నగర్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మైత్రి గ్రూప్స్ ఛైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను జిల్లాలో బుధవారం కొత్త జయపాల్‌రెడ్డి మిత్ర మండలి సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్ మైత్రి టవర్స్‌లో మైత్రి చానల్ ఎండీ బొల్లినేని సుజన్‌రావు, మిత్రమండలి సభ్యుడు దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కొత్త జయపాల్‌రెడ్డి మున్ముందు మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు. గంగాధర మండలం మంగపేటలో బైరి గంగారెడ్డి ఆధ్వర్యంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో హనుమాన్ దేవాలయంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్‌రావు ఆధ్వర్యంలో, గంగాధర మండలం మధురానగర్ మండ్లపల్లి రమేష్, నాగారపు సత్యనారాయణ, జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లిలో, గంగాధర మం డలం లక్ష్మీదేవిపల్లిలో జయపాల్ రెడ్డి మిత్రమండలి సభ్యుడు గుర్రం లావణ్యారాజిరెడ్డి ఆధ్వర్యంలో, గట్టు బుత్కూర్‌లో మిత్రమండలి సభ్యుడు కాంపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో, రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో వేడుకలు నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న మైత్రి చానల్ ఎండీ సుజన్‌రావు, మిత్రమండలి సభ్యులు





డాక్టర్ బంగారి స్వామికి గ్లోబల్ హెల్త్ లీడర్ అవార్డు

సుభాష్‌నగర్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఆసియా టుడే సంస్థ అందించే ఇండో-యూకే గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డును డాక్టర్ బంగారి స్వామి అందుకున్నారు. ఆసియా టుడే సంస్థ ప్రపంచ వ్యాప్త ంగా వైద్య రంగంలో అత్యున్నతమైన సేవలు అందించిన వారిని ఎంపిక చేసింది. లండన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అవార్డును అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని, వైద్యరంగం అంటే వృత్తిమాత్ర మే కాదని, బాధ్యతని అన్నారు.



అవార్డు అందుకుంటున్న డాక్టర్ బంగారి స్వామి

ఎస్‌యూలో చరిత్ర, టూరిజం డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలి

గణేశ్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): శాతవాహన యూని వర్సిటీలో చరిత్ర, టూరిజం డిపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలని చరిత్ర పరిరక్షణ సమితి, రాష్ట్ర కమిటీ కోరిం ది. బుధవారం వైస్ చాన్స్‌లర్ ప్రొఫె సర్ ఉమేష్ కుమార్‌ను కలిశారు. యూని వర్సిటీలో చరిత్ర, టూరి జం డిపార్ట్ మెంట్‌తోపాటు ప్రాంగణంలో శాతవాహనుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కేరళ సెంట్రల్ యూని వర్సిటీ టూరిజం ప్రొఫెసర్ గుజ్జెటి తిరుపతి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న బాధ్యులు


మహాశక్తి ఆలయంలో మంత్రి శ్రీధర్‌బాబు పూజలు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మహాశక్తి ఆలయంలో బుధవారం రాత్రి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు శేష వస్త్రాలు, ప్రసాదం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు.

























కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయ దశమి పర్వదినం సందర్భంగా కలెక్టర్ పమేలాసత్పతి బుధవారం జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతీ ఇంటా ఆనందోత్సాహాల్ని నింపాలని ఆకాంక్షించారు.



